మైనర్ కిడ్నాప్ కేసులో ఎవరినీ వదలొద్దు

● అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలి

● జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 9 : రెండు రోజుల కిందట దళిత కులానికి చెందిన ఇద్దరు మైనర్ బాలికల కిడ్నాప్, లైంగిక దాడి కేసులో తగు సాక్ష్యాధారాలను సేకరించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులకు త్వరగా శిక్ష పడే వరకు కేసును పర్యవేక్షించాలని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులతో సోమవారం కేసుకు సంబంధించి డీఐజీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 6న గద్వాల మండలంలో ఓ గ్రామానికి చెందిన ఇద్దరు మైనర్ పాఠశాలకు వెళ్లే క్రమంలో గ్రామ సమీపంలో ఇద్దరు యువకులు బాలికలను కిడ్నాప్ చేసి జిల్లా కేంద్రంలోని ఒక గదిలో బంధించి లైంగిక దాడికి పాల్పడ్డారని, మరుసటి రోజు వారు మరో నలుగురితో బాలికల గ్రామంలో సంచరించి బాధితుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేశారు. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వీలైనంత త్వరగా శిక్ష విధించేలా వేగవంతం చేయాలని డీఎస్పీ సత్యనారాయణకు పలు సూచనలు చేశారు. ఈ కేసులో నిరంతర పర్యవేక్షణ , మార్గదర్శకత్వం చేయాలని ఎస్పీ తోట శ్రీనివాసరావుకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఉన్నారు.

డీఐజీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ

అమరవాయిలో విద్యార్థిని సన్మానిస్తున్న జీహెచ్ఎం నరేశ్

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

మద్దకల్, సెప్టెంబర్ 9 : ఉమ్మడి జిల్లా స్థాయిలో జడ్చర్ల నియోజకవర్గలో ఆదివారం నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో మద్దకల్ మండలంలోని అమరవాయి పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఆనంద్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ం నరేశ్ తెలిపారు. సోమవారం పాఠశాలలో ఆనంద్‌తో పాటు పీఈటీ రామాంజనేయులును శాలువా, పూలమాలతో ఆయన సన్మానించారు. ఈనెల 14వ తేదీ నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తారని ఆ పోటీల్లో విద్యార్థి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

ఉత్తమ పురస్కారం అందుకుంటున్న బస్వోజు సుధాకరాచారి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9:తెలంగాణ పద్య సారసత్వ పీఠం వారు అందించే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని వనపర్తి పట్టణానికి చెందిన బస్వోజు సుధాకరాచారి అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. సుధాకరాచారికి ఈ అవార్డు రావడంపై ఉపాధ్యాయులు, కవులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

ధరూరు, సెప్టెంబర్ 9 : మండలంలోని మాల్‌దొడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఇటీవల కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యారాలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆమెను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో పాండు, అంజిసాగర్, నాగేంద్రం, దేశం పాండు, అంగన్‌వాడీ టీచర్ శారదాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాళ్ల సంఘం ఎన్నిక

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9 : వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోపాల్‌పేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య, కార్యదర్శిగా వనపర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొత్తకోట ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్, జాయింట్ కార్యదర్శిగా పెబ్బేరు కళాశాల ప్రిన్సిపాల్ బద్రసేన్, కోశాధికారిగా ఖిల్లాఘణపురం ప్రిన్సిపాల్ రాజశేఖర్, మహిళ కార్యదర్శిగా వనపర్తి ఉర్దూ మీడియం కళాశాల ప్రిన్సిపాల్ హైమావతి, ఈసీ మెంబర్‌గా వనపర్తి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రొవిజినల్ లిస్ట్‌ను సరిచూసుకోవాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9: జిల్లా వైద్యారోగ్య శాఖలో ఆరోగ్య మిషన్ కింద దరఖాస్తులు చేసిన అభ్యర్థుల ప్రొవిజినల్ లిస్ట్‌ను సరిచూసుకోవాలని డీఎంహెచ్‌వో సోమవారం ప్రకటనలో తెలిపారు. లిస్ట్‌లో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈనెల 10 నుంచి 13వ తేదీ వరకు దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలను జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్రమోహన్‌కు అందజేయాలన్నారు. ఇతర వివరాలకు www.wanaparthy.telangan a.gov.inలో చూసుకోవాలని , 8639397082, 8555802369 నెంబర్లకు సం ప్రదించాలన్నారు.

వైభవంగా ఫకీర్ వలీ ఉర్సు

అయిజ, సెప్టెంబర్ 9 : అయిజ సమీపంలో వెలిసిన హజరత్ ఖాజా సయ్యద్ బాబా ఫకీర్ వలీ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి నిర్వహించిన గంధం ఊరేగింపుతో ఉర్సు ప్రారంభం కాగా, సోమవారం ఉర్సును ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు తరలొచ్చిన దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా జరుగుతున్న ఫకీర్ వలీ ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు తరలొచ్చిన మొక్కులు చెల్లించుకోవడం ఆచారంగా వస్తుంది. దర్గాకు వచ్చిన భక్తులను నిర్వాహకులు ముర్షద్ అలీ ఫీరా షా ఖాద్రి ఆశీర్వదించారు. ఉర్సును పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ దేవన్న, కౌన్సిలర్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, ఖాజా మొహినుద్దీన్ దర్శించుకొని పూజలు చేశారు. దర్గా ప్రాంగణంలో వెలిసిన జాతరలో భక్తుల సందడి నెలకొన్నది.

11 నుంచి అడ్మిషన్లు

గద్వాలటౌన్,సెప్టెంబర్ 9 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో 2024-25, 2025-26 విద్యా సంవత్సరానికి గానూ మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 11నుంచి 20వ తేదీ వరకు అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఐటీఐ కళాశాలల కన్వీనర్ ఎస్‌వీపీ సత్యనారాయణ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సులో మిగిలిన సీట్లకు ఈనెల 1నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరిట్ ఆధారంగా తేదీల వారీగా ఆరోజు మిగిలిన సీట్లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తారని తెలిపారు.

మొక్కల్లో తేడాలు.. కొలతల్లో వ్యత్యాసం

ఆత్మకూరు, సెప్టెంబర్ 9: నాటిన మొక్కల్లో తేడాలు.. చేసిన పనుల్లో వ్యత్యాసాలు.. కూలీల హాజరులో తప్పులు.. డబ్బుల చెల్లింపుల్లో సాంకేతిక లోపాలు ఇలా ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీల్లో అనేక నిజాలు బయటపడ్డాయి. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో 14వ విడుత ఉపాధి పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు డీఆర్‌డీవో నాగేంద్రమ్, ఏవీవో రహీమ్, ఏపీడీ సుల్తాన్, అంబడ్స్‌మెన్ సత్యనారాయణరెడ్డి హాజరై మండలంలోని అన్నిగ్రామాల్లో జరిగిన పనుల వివరాలను ఎస్ఆర్‌పీలు, డీఆర్‌పీలు వివరించారు. మండలం వ్యాప్తంగా జరిగిన పనుల్లో ప్రాసెస్ వ్యాల్యువేషన్‌గా రూ. 3,88,535 లక్షలు, ఫైనాన్స్ డీవియేషన్‌గా రూ. 3,35,007లక్షలు, ఫైనాన్స్ మిస్ ఆపరేషన్‌గా రూ. 2,40,688 లక్షలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. మొత్తంగా బిల్లులు సక్రమంగా లేనందున షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ. 51,908 రికవరీకి అదనపు డీఆర్‌డీవో నాగేంద్రం ఆదేశించారు. అదే విధంగా రూ. 10,500 పెనాల్టి విధించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన 13 గ్రామపంచాయతీలల్లోనూ మొక్కలు కొన్ని గ్రామాల్లో మాత్రమే 75 శాతం వరకు పెరిగాయన్నారు. తప్పులు, లోపాలును సవరించుకొని బాధ్యతగా పనులు నిర్వహించేలా సూచించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపీవో శ్రీరాంరెడ్డి, ఏపీవో విజయభాస్కర్‌రెడ్డి, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

జూరాల @ 26 గేట్లు

గద్వాల, సెప్టెంబర్ 9 : జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. సోమవారం ఎగువ నుంచి 2,05,000 కూసెక్కులు వచ్చి చేరగా ప్రాజెక్టు వద్ద 26 గేట్లు ఎత్తి 2,11,002 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుతం 318.090 మీటర్లుగా ఉన్నది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం నీటి నిల్వ 8.790 టీఎంసీలు నమోదైంది. ప్రాజెక్టు నుంచి ఎడమ కాల్వ ద్వారా 290, కుడికాల్వకు 160, భీమా లిఫ్ట్-1కు 650తోపాటు విద్యుత్ ఉత్పత్తికి 27,076 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్లు

అయిజ, సెప్టెంబర్ 9 : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు టీబీ డ్యాంకు వరద కొనసాగుతున్నది. దీంతో 13 గేట్ల ద్వారా వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సోమవారం తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో 35,005 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 35,005 క్యూసెక్కులు నమోదైంది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 101.773 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. 1633 అడుగుల నీటి మట్టానికి గానూ 1632.00 అడుగులు ఉన్నది. అలాగే ఆర్డీఎస్ ఆనకట్టకు 39,036 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 38,400 క్యూసెక్కుల వరద నీరు సుంకేసుల బ్యారేజీకి చేరుతోంది. ఆర్డీఎస్ ఆయకట్టుకు 636 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆనకట్టలో 10.6 అడుగుల మేరకు నీటిమట్టం ఉన్నది.

ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు..

కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 93,744 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 1,01,638 క్యూసెక్కులు నమోదైంది. ప్రాజెక్టు గరిష్ఠస్థాయి నీటి మట్టం 1705 అడుగులకు గానూ ప్రస్తుతం 1704.33 అడుగులు ఉన్నది. పూర్తి స్థాయి గరిష్ఠనీటి మట్టం 129.72 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 120.01టీఎంసీల నిల్వ ఉన్నది. నారాయణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 1,09,907 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 1,08,720 క్యూసెక్కులు ఉన్నది. గరిష్ఠస్థాయి నీటి మట్టం 1615 అడుగులకు గానూ ప్రస్తుతం 1613.58 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటి నిల్వ 37.64 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 36.03 టీఎంసీలు ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

బడీడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

కేటీదొడ్డి, సెప్టెంబర్ 9 : బడీడు పిల్లలను పనుల్లో పెట్టినా, పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో సురేశ్ హెచ్చరించారు. మండలంలోని ఈర్లబండ, పాతపాలెం గ్రామంలో పత్తి పొలాల్లో అధికారులు పర్యటించి బడీడు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ మోహన్, జీహెచ్ఎం చంద్రసేనారెడ్డి, డీటీ శివశంకర్ పాల్గొన్నారు.

జోగుళాంబను దర్శించుకున్న మార్కెట్ కమిటీ సభ్యులు

అలంపూర్, సెప్టెంబర్ 9 : అలంపూర్‌లోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అలంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్prasad, వైస్‌చైర్మన్ పచ్చర్ల కుమార్, కమిటీ సభ్యులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పురేందర్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలుకగా వారు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కొత్తకోట,సెప్టెంబర్ 9 : పట్టణ కేంద్రంలోని 9మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారుల ఇండ్ల వెళ్లి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయేజ్ ఉన్నారు.

BLOCKBUSTER
నేడే చూడండి
KALPATHI S. AGHORAM
ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్
GOAT
MYTHRI THEATRES
విమల్ 70 - బాలానగర్ 11.20,2.50,6.40,10.20
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30PM
జగదాంబ - ఘట్‌కేసర్ 2.50,10.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
అర్జున్ - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 10.45,2.15,6.00,9.15
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 7.30PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45
తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.00,2.15,6.00,9.15
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 2.25,9.30
శ్రీలక్ష్మి - కర్నన్‌ఘాట్ 11.30,6.30
తారకరామ - కాచిగూడ 10.45,2.30,6.00,9.30
రామకృష్ణ - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 10.45,2.15,5.45,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
జ్యోతి - ఆర్‌సిపురం 10.45, 2.15,5.45,9.15
స్వప్న - కాటేదాన్ 11.00,2.15,5.55,9.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 10.45,2.15,5.45,9.15
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.15,2.30,6.15,9.30
లక్ష్మీ - శంషాబాద్ 11.15,2.30,6.00,9.00
సెన్సేషన్ - భైరతాబాద్ 11.15,2.45,6.15,9.45
విజేత - బోరబండ11.00,2.30,6.00,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
సాయిరంగ - మియాపూర్ 10.45,5.45
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.15
సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ - లంగర్‌హౌజ్ 10.45,2.15,5.45,9.15
శేట్టి - చౌదరిగూడెం 11.00,2.30,6.00,9.30
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
హిందీ వెర్షన్
ముక్తాగామకృష్ణ 35 - అబ్దీ 11.16,2.31,6.01,9.16
పివిఆర్ ప్లాటినమ్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - ఐడిఏఎల్
మిరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
ఏఎఐ ఎ/సి - అమీర్‌పేట్
ఏఎంబి ఎ/సి -గచ్చిబౌలి
పివిఆర్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ఏపీ ఫ్యీర్ -ఉప్పల్
టివోలి - సికింద్రాబాద్
అపర్ణ ఎ/సి - నల్లగండ్ల
ఏషియన్‌రాధిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర